PUBLIC HEALTH FOUNDATION OF INDIA

STEPS

పొగాకు అందుబాటులో లేకుండా మైనర్స్ (18 లోపు వయస్సువారు) ని కాపాడుటకు కమ్యూనిటీ చర్య

పొగాకు మాత్రమే దాని ఉత్పత్తిదారులచే తయారు చేయబడినదంతా వాడితే ప్రజలకు ప్రాణహాని కలిగిస్తూ చట్టబద్ధంగా అమ్మబడే వినియోగదారుల ఉత్పత్తి. పొగాకు పరిశ్రమ నిరంతరం పరిణతి చెందని మరియు యువకులను వెతుకుతూ పొగాకు సంబంధ వ్యాధుల వలన చనిపోయిన వారి స్థానంను భర్తీ చేసుకొనుటకు వారి వినియోగదారుల సంఖ్యను తిరిగి నింపుకొనుటకు పని చేస్తుంది.

ఈ ప్రమాదకరమైన ఉద్దేశంతో, పొగాకు పరిశ్రమ పొగాకు ఉత్పత్తుల పట్ల కౌమారదశలో ఉన్న వారు మరియు చిన్న పిల్లలను ఆకర్షించి వారిని వాటికి బానిసలయ్యే విధంగా చేయుటకు లక్ష్యంగా చేసుకొంటుంది.

పొగాకు వాడకం అనేది కమ్యూనిటీకి పెద్ద సామాజిక, ఆర్థిక మరియు ఆరోగ్య భారం, ఎందుకంటే పని చేసే వయస్సులో ముందుగానే మరణాల వలన కేవలం జీవితంకు గొప్ప నష్టమే గాకుండా అది కుటుంబమునకు ఆధారమైన వ్యక్తి, కమ్యూనిటీకి మరియు జాతికి సహకరించే వ్యక్తి లేకుండా నష్టం కలిగిస్తుంది.

శ్రద్ధగల మరియు చురుకైన పౌరునిగా మరియు పొగాకు వ్యతిరేక కమ్యూనిటీ సభ్యునిగా మేము మీకు పొగాకు వలన పెరిగి పోతున్న భారం అర్థం చేసుకోమని మరియు బారతీయ పొగాకు నియంత్రణ చట్టంను అర్థం చేసుకోమని కోరుతున్నాము, అది ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాలను పొగాకు వాడకం వలన అనారోగ్య ప్రభావాల నుండి నివారించుటకు దోహదపడు తుంది. మేము మిమ్ములను మీ కమ్యూనిటిని పొగాకు వలన ప్రమాదం గురించి అవగాహన కల్పించుటకు, మార్గదర్శక సూత్రాలను అందించుటకు మరియు మీ కమ్యూనిటీలో సమర్థవంతమైన పొగాకు నియంత్రణ చట్టం అమలుకి చొరవ తీసుకోమని కోరుతున్నాము.

పొగాకు వాడకం ప్రాణాంతకం:

ప్రపంచంలో మరణాలకు దారితీసే ఎనిమిది కారణాలలో ఆరు పొగాకు వాడకం వలన కలుగుతున్నాము మరియు ముందుగానే మరణాలకు దారితీస్తున్నాయి.

- ప్రతిరోజూ 16000 కంటే పైగా ప్రపంచవ్యాప్తంగా జనం పొగాకు వాడకం వలన చనిపోతున్నారు.
- ప్రతిరోజూ దాదాపు 3000 మంది పైగా ఇండియాలో పొగాకు వాడకం వలన చనిపోతున్నారు.

- ఇండియాలో సుమారు 20 మంది స్త్రీలలో ఒకరు మరియు 5గురు మగవారిలో ఒకరు 30 నుండి 69 సం॥ల మధ్యలో పొగ త్రాగుట వలనే చనిపోతున్నారు.
- ఇండియా నోటి క్యాన్సర్‌కి ప్రపంచ రాజాధాని మరియు దీనిలో 90% కేసులు పొగాకు వాడకం వలన చనిపోతున్నారు.
- కాని ఇంకా 270 కి పైగా మిలియన్ బారతీయులు పొగాకు వాడుతున్నారు.
- ఇండియాలో, సుమారు 5500 మంది పిల్లలు మరియు కౌమారదశలోని పిల్లలు రోజూ పొగాకు ఉత్పత్తులను వాడుట మొదలు పెడుతున్నారు.
- నేడు పొగ త్రాగుతున్న 100 మంది టీనేజ్‌వారిలో, 50 మంది చివరికి పొగాకు సంబంధించిన వ్యాధితో చనిపోతున్నారు.

యువత ప్రమాదంలో ఉన్న లక్ష్యాలు:

గ్లోబల్ యూత్ పొగాకు సర్వే 2009, 13–15 సం॥ల వయసున్న కౌమార దశలోని బారతీయులలో నిర్వహించిన సర్వే వెల్లడించిన విషయాలు:

- సుమారు 15% మంది ప్రస్తుతం ఏదైనా రకంగా పొగాకు వాడుతున్నారు.
- దాదాపు 37% మంది కౌమారదశలో ఉన్నవారు 10 సం॥ల కంటే చిన్న వయస్సులో పొగ త్రాగుట ఆరంభించినవారు.
- భారతీయ గృహాలలో 4 యువకులలో ఒకరు మరొకరు పొగ త్రాగుతుంటే దాని వలన ప్రభావం పడుతున్నవారు.

మైనర్ పిల్లలకు పొగాకు తేలికగా అందుబాటు మరియు లభ్యత:

- 5.7% సాధారణంగా ఇంటి వద్ద పొగత్రాగుతారు.
- 47.0% దుకాణంలో సిగరెట్స్ కొంటారు.
- 56.2% మంది వారి వయస్సు కారణంగా దుకాణంలో తిరస్కరించబడకుండా సిగరెట్స్ కొన్నవారు.
- 74.4% గడిచిన 30 రోజులలో బిల్‌బోర్డులపై ప్రో–సిగరెట్ ప్రకటనలు చూసినవారు.
- 8.1% పొగాకు కంపెనీ ప్రతినిధిచే ఉచితంగా అందించబడే సిగరెట్స్.

పొగాకుకి బానిస కావటం:

- పొగాకులోని నికోటిన్ వేగంగా రక్తంలోకి పీల్చుకోబడుతుంది మరియు అది 7 సెకండ్లలోపే మెదడుకి చేరుతుంది.
- నికోటిన్ అనేది హెరాయిన్, కొకైన్ మరియు ఆల్కహాలు మాదిరిగానే మత్తు పదార్థంగా గుర్తించబడుతుంది.
- పొగ త్రాగేవాందరిలో మూడవ వంతు మంది రోజుకు కొన్ని సిగరెట్స్ త్రాగిన ఒక నెలలోపే దానికి బానిసఅయ్యేలా చేస్తుంది.
- పొగ రహిత పొగాకు వలన నికోటిన్ రక్తంలోకి తీవ్రంగా, వేగంగా, ఎక్కువ కాలం మరియు నిరంతరం గ్రహిస్తుంది.
- కౌమారదశలో ఉన్నవారు పొగాకు ప్రయత్నించుట దానికి లోనుకావటం మరియు దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుంది.

మైనర్ పిల్లలకు పొగాకు ఉత్పత్తులను ఎందుచేత అమ్మరాదు:

1. యవ్వనం నుండి పొగాకు వాడే వ్యక్తులకు ఇతరుల కంటే ముందుగానే తీవ్ర వ్యాధులకు లోనుకావటానికి ఎక్కువ అవకాశం ఉంది మరియు ముందుగానే చనిపోతారు.
2. బాల్యంలో పొగ త్రాగుట మొదలు పెట్టిన వ్యక్తులలో పొగ త్రాగుటకు సంబంధించిన వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ముందుగానే గమనించబడుతుంది.
3. బాల్యం నుండి లేక యవ్వనంలో ఉన్నప్పుడు పొగరాని పొగాకు వాడుట మొదలు పెట్టిన వారిలో చిన్నవయస్సులోనేనోటి క్యాన్సర్ కనిపిస్తుంది. నోటి క్యాన్సర్ కారణంగా ప్రజలు 20–25 సం॥ల ముందుగానే చనిపోతారు.

మైనర్ పిల్లలు పొగాకు ఉత్పత్తులను ఎందుచేత అమ్మరాదు:

- మైనర్ పిల్లవాడికి పొగాకు ఉత్పత్తులను అమ్మే పెద్దవారి కంటే మరొక పిల్లవాడి నుండి పొగాకు ఉత్పత్తులను కొనుట సులువు అవుతుంది.
- చిన్నపిల్లలచే అమ్మకం ఆ పిల్లలకు మరియు ఇతరులకు పొగాకు వాడకం సరైనదేననే సందేశం కూడా ఇవ్వవచ్చు.
- చిన్న పిల్లలచే అమ్మకం అనేది పొగాకు మంచి వ్యాపారం అని యువతకు తప్పుడు సందేశం అందేలా దారితీయవచ్చు.
- బడి మానివేసిన కౌమారదశలో ఉన్న పిల్లలు మిగతా యువత కంటే ఎక్కువగా పొగాకుని అమ్మవచ్చు.

విద్యా సంస్థలకు దగ్గరిలో పొగాకు ఉత్పత్తులను ఎందుచేత అమ్మరాదు:

- యువ విద్యార్థులు వారి సమయంలో చాలావరకు స్కూల్స్ మరియు కాలేజ్‌లలో గడుపుతారు మరియు విద్యాసంస్థలకు దగ్గరిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం, దానికి తోడు ఆకట్టుకొనే పొగాకు ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మే చోట పెట్టే ఆకట్టుకొనే పోస్టర్లు మరియు బిల్‌బోర్డులను పొగాకు వాడకం పట్ల యువతను ఆకర్షిస్తుంది.
- పొగాకు పరిశ్రమ పొగాకు వాడకం వలన చనిపోయినవారికి బదులుగా కొత్త కస్టమర్లను పొందుటకు ప్రత్యేకించి కౌమారదశలో ఉన్నవారు మరియు యువకులను లక్ష్యంగా చేసుకొంటున్నది.
- యువత వారి జీవితంలో బాగా ప్రభావితమయ్యే దశలో ఉంటారు: అందుచేత వారి స్కూల్సు మరియు పరిసరాలను పొగాకు రహితంగా ఉంచుట అవసరం.
- తీవ్రంగా పొగాకు ప్రకటనలు మరియు పొగాకు మార్కెటింగ్ ఫలితాలు స్టూడెంట్స్‌లో పొగాకు వాడకం పెంచినది, దానితో పాటు పొగాకు ప్రకటనలు చూసిన వారిలో పొగాకు వాడకం అధికంగా ఉంటుంది.

COTPA యొక్క సెక్షన్ 6 ఏదైనా రకంగా పొగాకు ఉత్పత్తులను మైనర్స్‌కి అందుబాటులో ఉండుటను నిషేదిస్తుంది. ఈ నియమాలను ఉల్లంఘించుట అనేది 200రూ. వరకు ఫైన్ విధించబడుతుంది. ఈ చట్టంలో .... ఉంటాయి

- మైనర్‌కి పొగాకు ఉత్పత్తులను అమ్మరాదు
- మైనర్‌చే పొగాకు ఉత్పత్తులను అమ్మరాదు
- అమ్మే వ్యక్తి పొగాకు కొనే వ్యక్తి మైనర్ కాకుండా చూసుకోవాలి
- వెండింగ్ మెషిన్ ద్వారా పొగాకు ఉత్పత్తులను అమ్మరాదు
- అమ్మేవారు ' పద్దెనిమిది సంవత్సరాల లోపు వయస్సువారికి పొగాకు ఉత్పత్తులను అమ్మకం శిక్షార్హమైన నేరం అనే బోర్డుని 50% బోర్డు కవర్ చేస్తూ మిగతా 50% బోర్డుని ఆరోగ్యంపై పొగాకు వాడకం వలన అనారోగ్య ప్రభావము లను తెలిపే బొమ్మల కవర్ చేస్తూ ప్రదర్శించాలి.
- పొగాకు ఉత్పత్తులను పద్దెనిమిది సంవత్సరాల లోపు వయస్సు వారికి తేలికగా అందుబాటులో ఉండే విధంగా ప్రదర్శించబడరాదు.
- విద్యా సంస్థల యొక్క 100 గజాల పరిదిలోపల పొగాకు ఉత్పత్తులను అమ్మరాదు (బయటి ప్రహరి గోడ నుండి)
- విద్యా సంస్థల యొక్క ఇన్‌చార్జ్ సంస్థకు 100 గజాల పరిదిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు నిషేదించడమైనది అని బోర్డు ప్రదర్శించాలి.

చట్టం కూడా పొగాకు ప్రకటనలు, ప్రమోషన్ మరియు స్పాన్సర్‌షిప్‌ని నిషేదిస్తుంది.:

చిన్న పిల్లలకు పొగాకు ఉత్పత్తుల గురించి తెలియకుండా దూరంగా ఉంచుటకు , COTPA యొక్క సెక్షన్ 5 పొగాకు ఉత్పత్తులకు నేరుగా మరియు వేరేవిధంగా ప్రకటనలు, ప్రమోషన్ మరియు స్పాన్సర్‌షిప్‌ని నిషేదిస్తుంది. అయినా ప్యాక్ మీద మరియు అమ్మే చోటులో ఈ పరిస్థితులతో పెట్టే బోర్డు తప్ప మిగతా వాటిని నిషేదిస్తుంది.

- బోర్డు సైజ్ 60 సెం.మీ×45 సెం.మీ మించిఉండరాదు.

- బోర్డు యొక్క పై కొన మీద హెచ్చరిక అంటే " పొగాకు ప్రాణాంతకం" లేక " పొగాకు క్యాన్సర్‌కి కారణం" అనేదానితో ఉండాలి.
- బోర్డు మీద బ్రాండ్ ప్యాక్ షాట్ లేకుండా, బ్రాండ్ పేరు లేకుండా లేక ప్రమోషనల్ సందేశం లేకుండా లేక చిత్రం లేకుండా లేక వెనుక వెలిగే బోర్డు కాకుండా కేవలం లభించే పొగాకు ఉత్పత్తుల రకంతోనే ఉండాలి.
- సెక్షన్ 5 ఉల్లంఘించినందుకు పినాల్టీలు.

  - మొదటి ఉల్లంఘన : 2 సం॥ల వరకు జైలు లేదా 1000రూ. ఫైన్ లేక రెండూ.
  - తరువాత ఉల్లంఘనలకు 5 సం॥ల వరకు జైలు మరియు 5,000 వరకు ఫైన్ విధించబడుతుంది.

యువతకు పొగాకు అందుబాటులో లేకుండా చేయటంలో కమ్యూనిటీ పాత్ర:

- కమ్యూనిటీలో యువత మరియు కౌమారదశలో ఉన్నవారికి పొగాకు వలన ప్రమాదాల గురించి హెచ్చరించాలి.
- తల్లిదండ్రులు మరియు పెద్దవారిని తమ కోసం పొగాకు ఉత్పత్తులను తెమ్మని పిల్లలను అడగరాదని తెలియపర్చాలి.
- విద్యాసంస్థకు 100 గజాల పరిదిలో అమ్మకానికి వ్యతిరేకంగా హెచ్చరిస్తూ విద్యా సంస్థల యాజమాన్యం హెచ్చరిక బోర్డుని ప్రదర్శింమని కోరాలి.
- సంస్థలు నిర్వహించేదానిని పర్యవేక్షించాలి మరియు తల్లిదండ్రులు టీచర్స్ మీటింగ్‌లో అభ్యంతరాలు లేవనెత్తాలి.
- పొగాకు వ్యాపారులు లేక బడ్డీ కొట్టు యజమానులకు COTPA క్రింద శిక్షలు మరియు పినాల్టీల గురించి తెలుపాలి.
- పొగాకు వ్యాపారులు లేక బడ్డీ కొట్టు యజమాలకు అవగాహన కల్పించాలి :

  - 18 సం॥లోపు వయస్సువారికి అమ్మటానికి నిరాకరించాలి.
  - ఆ పొగాకు ఉత్పత్తి మైనర్ యొక్క తల్లిదండ్రులు లేక వారి కుటుంబములోని వేరొకరి కోసం.
  - అని తెలిసినా కూడా అమ్మటానికి నిరాకరించాలి.
  - మైనర్స్‌కి అమ్మకూడదని హెచ్చరిస్తూ బోర్డుని ఉంచాలి.
  - విద్యా సంస్థ నుండి 100 గజాల పరిదిలో పొగాకు అమ్మటం ఆపివేయాలి లేక అలాంటి కొట్టుని తీసివేయాలి.
  - పొగాకు ఉత్పత్తుల యొక్క ప్రకటనలు లేక ప్రమోట్ చేసే ఏ పోస్టర్, పాంప్లెట్స్ లేక బిల్‌బోర్డులను ప్రదర్శించరాదు.
  - పబ్లిక్ దృష్టికి కనిపించేవిధంగా ఏ పొగాకు ఉత్పత్తిని ప్రదర్శించరాదు.
  - 18 సం॥ల లోపు వయసున్న వారు ఎవరైనా వస్తే పొగాకు అమ్మటానికి అతని వయస్సు ప్రూఫ్ అడగండి.
  - పొగాకు ఉత్పత్తులన్నింటికి నిర్దేశించిన బొమ్మలతో ఆరోగ్య హెచ్చరికలు ఉండేలా చూసుకోవాలి.

- COTPA నియమాలను ఉల్లంఘించిన ఎవరైనా పొగాకు వ్యాపారులు లేక బడ్డీ కొట్టు వారిపై తగిన చర్యకు దగ్గరి పోలీస్ స్టేషన్‌లో లేక జిల్లా స్టీరింగ్ కమిటీకి ఫిర్యాదు చేయండి.

RESEARCH TRAINING ADVOCACY
STEPS
STRENGTHENING OF TOBACCO CONTROL EFFORTS THROUGH INNOVATIVE PARTNERSHIPS AND STRATEGIES

పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా
పిహెచ్‌డి హౌస్, 2వ అంతస్తు, 4/2, సిరిఫోర్ట్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, ఆగష్టు క్రాంతి మార్గ్, న్యూఢిల్లీ –110 016,
ఇండియా ఫోన్ : +91–11–46046000, ఫాక్స్ : + 91–11–41648513,
వెబ్‌సైట్ : డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.పిహెచ్ఎఫ్ఐ. ఒఆర్జి, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సిటిసిహెచ్‌పి.ఓఆర్జి